ప్రైవేటీకరణ కుట్రలను తిప్పికొడతాం

మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నాయకులు

టీబీజీకేఎస్ ఆర్జీ-3,ఏపీఏ ఇన్‌ఛార్జి పింగిలి సంపత్ రెడ్డి

రామగిరి, జూన్ 30: సింగరేణి సంస్థ తెలంగాణ అస్తిత్వమని,అలాంటి సంస్థను ప్రైవేటుపరం చేసేందుకు జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఎంతటి పోరాటాలకైనా సిద్ధంగా ఉన్నామని టీబీజీకేఎస్ ఆర్జీ-3, ఏపీఏ ఇన్‌చార్జి పింగిలి సంపత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశలవారీ ఆందోళనలో భాగంగా జూలై 1 నుంచి అన్ని గనుల మేనేజర్లకు మెమోరాండం ఇస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన, 3న గనులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మల దహనం, 6న జీఎం కార్యాలయాల ఎదుట ధర్నాలు, 9న గోదావరిఖనిలో మహాధర్నా ఉంటుందన్నారు. కార్యకర్తలు, సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ నుంచి ప్రైవేటు సంస్థలు ఒక్క బొగ్గు పెల్ల కూడా తీయకుండా అడ్డుకొని తీరుతామన్నారు. సమావేశంలో నాయకులు ఇసంపల్లి రమేష్, దాసరి మల్లేష్, మాదారపు కేశవరావు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవం

కేక్ కట్ చేస్తున్న క్రీడాకారులు

సుల్తానాబాద్ జూన్ 30: సుల్తానాబాద్‌లోని ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్‌లో ఆదివారం అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సీనియర్ ఖో ఖో క్రీడాకారుడు బీ రవీందర్ కేకట్ కట్ చేశారు. క్రీడాకారులకు ఖోఖో దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఖోఖోలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చిన ఘనత సుల్తానాబాద్‌కే దక్కిందన్నారు. 2036 లో భారత్ ఆతిథ్యమివ్వనున్న ఒలంపిక్స్‌లో ఖోఖో క్రీడకు చోటు దక్కడం గర్వకారణమని అన్నారు. అనంతరం ఆయన ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్ కోచ్, భారత ఖోఖో జట్టు మాజీ క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్‌ను సత్కరించారు. క్రీడాకారులకు స్వీట్లు పంచారు. జాతీయ సీనియర్ ఖో ఖో క్రీడాకారులు సిలివేరి మహేందర్, ఎక్బాల్, ఫిజికల్ డైరెక్టర్ ప్రణయ్, గజభీంకార్ పవన్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఓదెల మల్లికార్జున స్వామిని దర్శించుకుంటున్న జడ్జి దంపతులు

ఓదెల, జూన్ 30: ఓదెల మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వానకాలం వ్యవసాయ పనులు ప్రారంభం అవుతుండడంతో రైతులు ఎక్కువగా స్వామి వారి దర్శనానికి వస్తున్నారు. జూలై రెండో ఆదివారం జరిగే పెద్దపట్నం బ్రహ్మోత్సవాలతో జాతర ముగియనుంది. దీంతో వివిధ దూర ప్రాంతాల నుంచి భక్తులు ప్రత్యేక వాహనాలు, రైళ్ల ద్వారా భారీగా తరలివస్తున్నారు. ఇక్కడే పోచమ్మ దేవాలయం కూడా ఉండడంతో భక్తులు పనులను ప్రారంభించే ముందు అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. ఈ కారణంగా మల్లన్న ఆలయం భక్తులతో కిక్కిరిసి పోయింది. స్వామి వారికి పట్నాలు వేసి, బోనాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

మల్లన్నను దర్శించుకున్న జడ్జి దంపతులు

ఓదెల మల్లన్న ఆలయాన్ని గోదావరిఖని రెండో అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి వెంకటేశ్ దుర్వా దంపతులు దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా జడ్జి దంపతులకు వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. జడ్జి దంపతులకు స్వామి వారి జ్ఞాపికను ఆలయ చైర్మన్ మల్లేశంయాదవ్, వేదపండితులు అందజేశారు.

రైతుబంధు కొనసాగించాలి

ధర్మారం : మాట్లాడుతున్న డీఏవో ఆదిరెడ్డి

ఎలిగేడు, జూన్ 30: గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధును కొనసాగించాలని రైతులు డిమాండ్ చేశారు. ధూళికట్ట సింగిల్ విండో రైతువేదికలో ఆదివారం సమావేశం నిర్వహించారు. విండో పరిధిలోని రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఐదు నుంచి పదెకరాల లోపు వ్యవసాయ భూమి ఉండి, వ్యవసాయం చేస్తున్న రైతులకు మాత్రమే రైతుబంధు వర్తింపజేయాలన్నారు. మద్దతు ధర ప్రకటించాలని, పండించిన ప్రతిపంటకు బోనస్ ఇవ్వాలని, బీడు భూములకు రైతుబంధు ఇస్తూ ప్రజాధనాన్ని వృథా చేయొద్దని రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి మాట్లాడారు. రైతుబంధు పథకానికి సంబంధించి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్నదని తెలిపారు. రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వమైనా రైతులకోసమే పనిచేస్తుందని చెపారు. రైతులకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని, అప్పుడే అన్నదాత ఆర్థికంగా అభ్యున్నతికి సాధిస్తాడని, దళారుల చేతుల్లో నష్టపోకుండా ఉంటాడని విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు అన్నారు. సమావేశంలో మానిటరింగ్ ఆఫీసర్ ఎండీ ఇమాన్, ఏఈవో చలందుల పద్మ, సీఈవో రవీందర్‌రెడ్డి, డైరెక్టర్లు పోల్సాని పుల్లారావు, బత్తిని లచ్చ య్య, కాల్వ అయిలయ్య, రేవెల్లి సమ్మయ్య, కొమ్మ భూమయ్య, బూసారపు రాజయ్య, రైతులు పాల్గొన్నారు.

ఐదెకరాల్లోపు ఉన్న వారికి సాయం అందించాని తీర్మానం

ధర్మారం,జూన్ 30: రాష్ట్ర ప్రభుత్వం పంట పెట్టుబడి కోసం రైతు భరోసాయఆన్ని ఐదెకరాలలోపు భూమి ఉన్న రైతులకు ఇవ్వాలని నంది మేడారం గ్రామ రైతులు తీర్మానించారు. ఈ మేరకు ఆదివారం గ్రామంలోని రైతు వేదికలో సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా సాయంపై ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సహకార శాఖ మానిటరింగ్ అధికారి హెచ్ సత్యనారాయణ, ఏవో పూర్ణిమ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఏవో ఆదిరెడ్డి రైతు భరోసా సాయంపై రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఐదెకరాల లోపు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా సాయం అందించాలని తీర్మానించారు. ప్రభుత్వ అసైన్డ్ భూములు, కౌలు రైతులు, ఐటీ చెల్లిస్తున్న వారు, హార్వెస్టర్, ట్రాక్టర్లు ఉన్న వారికీ సాయం అందించాలని స్పష్టం చేశారు. రైతుల తీర్మానాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని డీఏవో తెలిపారు. ఏఈవోలు, సింగిల్ విండో వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు, డైరెక్టర్లు భారత స్వామి, మోర కొమురయ్య,పాలమాకుల తిరుపతిరెడ్డి, ఇస్లావత్ రూపా నాయక్ పాల్గొన్నారు.

సహకార సంఘం సర్వసభ్య సమావేశం

జ్యోతినగర్(రామగుండం), జూన్ 30: రామగుండంలోని మేడిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం సంఘం కార్యాలయంలో నిర్వహించారు. రైతు భరోసాకు సంబంధించిన విధి విధానాలు, రైతుల అభిప్రాయాలు సేకరించారు. పదెకరాల్లోపు వ్యవసాయ భూమి ఉన్న వారందరికీ రైతుబంధు సాయం ఇవ్వాలని మెజార్టీలు రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మరికొంత మంది రైతులు ఐదెకరాలో వరకు ఇవ్వాలని చెప్పారు. ఇక్కడ జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కోఆర్డినేటర్ రామాంజన్‌చారి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ కుమార్, రామగుండం ఏవో ప్రకాశ్, కార్యదర్శి వైద్య రమేశ్, రమణ, సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధరిణి పోశం, డైరెక్టర్లు తాటికొండ రాజబాబు, సందినేని వెంగళరావు, పరశురాం, కట్కూరి శ్రీధర్‌రెడ్డి, గుజ్జుల రమణారెడ్డి, లక్ష్మీపురం, మల్యాలపల్లి, రాయదండి, గోలివాడ, జనగామ గ్రామాల రైతులు ఉన్నారు.

5 ఎకరాలలోపు ఉన్న వారికే

ప్రభుత్వం పంట పెట్టుబడి కోసం ఇచ్చే సాయం ఐదెకరాల్లోపు భూమి ఉన్న వారికి ఇవ్వడమే మంచిది. ఎక్కువ మంది రైతులకు ఐదెకరాల వరకు మాత్రమే వ్యవసాయ భూమి ఉంటుంది. ఈ విధానం వలన ప్రతి రైతుకూ మేలు జరుగుతుంది. ప్రజాధనం దుర్వినియోగం కాదు. అవసరమైన రైతులకు మాత్రమే సాయం అందుతుంది.ప్రభుత్వం కూడా రైతుల అభిప్రాయానికి గుర్తింపు ఇచ్చి రైతు భరోసా సాయం అందించాలి.

సానా శంకరయ్య, రైతు- నంది మేడారం ,ధర్మారం మండలం

అసైన్డ్ భూములకూ ఇవ్వాలి

మాది నంది మేడారం. గ్రామ శివారలోని సర్వే నెంబర్ 84లో నాకు రెండెక రాల వ్యవసాయ భూమి ఉంది. ఋూ భూమిలో వ్యవసాయం చేసుకుంటున్న. ఆ భూమికి పట్టాదారు పాసు పుస్తకం కూడా ఉంది. అయితే రెవెన్యూ అధికారులు ధరణి ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోడంతో నాకు గతంలో రైతుబంధు సాయం అందలేదు. ఈ ప్రభుత్వం అసైన్డ్ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయించి రైతు భరోసా సాయాన్ని అందించాలి.

సిరిపురం భీమమ్మ,రైతు- నంది మేడారం , ధర్మారం మండలం

ఆర్థికసాయం

జూలపల్లి, జూన్ 30 : జూలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద గూడెల్లి సరవ్వకు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరిగిపోవడంతో ఇబ్బందులు పడుతుంది. ఈ క్రమంలో పద్మశాలీ సంఘం జిల్లా అడహక్ కమిటీ చైర్మన్ వల్స నీలయ్య స్పందించి వైద్య ఖర్చుల కోసం ఆమెకు రూ. 5,500 ఆదివారం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. స్థానిక పద్మశాలీ సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. జూలపల్లి గ్రామ కమిటీ సభ్యులను సన్మానించారు. ఇక్కడ మండలాధ్యక్షుడు దేవసాని లక్ష్మీపతి, గ్రామాధ్యక్షుడు మేర్గు కనకయ్య, ప్రధాన కార్యదర్శి సిరిపురం సత్యం, ఉపాధ్యక్షులు కోడూరి రాజేశ్వర్, కొండ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి సాంబారి ఆంజనేయులు, కోశాధికారి మేర్గు కనకయ్య, సంయుక్త కార్యదర్శి బైరి భూమయ్య, నాయకులు బూర్ల లక్ష్మీనారాయణ, డీవీఎస్ మూర్తి, దాసు, నల్ల వెంకటేశ్, పెగడ చందు, రవీందర్, దీకొండ ఆంజనేయులు, దీకొండ పోశాలు పాల్గొన్నారు.

బైక్ పైనుంచి పడి ఒకరి తీవ్ర గాయాలు

కాల్వశ్రీరాంపూర్, జూన్ 30: గంగారం గ్రామ శివారులోని హుస్సేన్‌మియా వాగు బ్రిడ్జి దగ్గర మూలమలుపు వద్ద ఆదివారం బైక్ అదుపు తప్పడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పెద్దపల్లి మండలం మారేడుగొండ గ్రామానికి చెందిన కమటం రమేశ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కాల్వశ్రీరాంపూర్ నుంచి మారేడుగొండకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలైన అతనిని 108 అంబులెన్స్‌లో పెద్దపల్లి దవాఖానకు తరలించారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

అజయ్(ఫైల్)

ముత్తారం, జూన్ 30: రెండు రోజుల క్రితం మండలంలోని కేశనపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మైదంబడ గ్రామానికి చెంది న సిరవేన అజయ్ (25) గాయపడగా, కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. అతనికి భార్య ప్రవంతి, నాలుగేళ్ల కూతురు ఉన్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివకుమార్, కాంగ్రెస్ నాయకులు ఎర్రం సంతోష్, బియ్యాని రాజబాబు, బియ్యాని రాజేందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

ముల్కలపల్లిలో నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జీఎం సుధాకర్ రావు

కమాన్‌పూర్, జూన్ 30: మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో రూ.4.50లక్షల వ్యయంతో సింగరేణి సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రంను ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు ఆదివారం ప్రారంభించారు. సింగరేణి భూ నిర్వాసితుల సంక్షేమానికి యాజమాన్యం వెనుకాడదన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి రామచంద్రారెడ్డి, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ, పీఓ రాధాకృష్ణ, ఎస్ఓటు జీఎం రఘుపతి, పర్యావరణ అధికారి రాజారెడ్డి, పీఎం రవీందర్ రెడ్డి ఇతర అధికారులు ఉన్నారు.

ఘనంగా పెద్దమ్మ బోనాలు

ధర్మారం, జూన్ 30: మండలంలోని సాయంపేటలో ఆదివారం పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్ల, జమిడిక మేళాల మధ్య మహిళలు బోనాలతో ఊరేగింపుగా పెద్దమ్మ గుడికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించారు. వర్షాలు బాగా కురవాలని, పాడి పంటలు, ప్రజలంతా బాగుండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెనెల్లి సాయికుమార్, ముదిరాజ్ కులపెద్దలు బొడిగే నర్సయ్య, పెద్ద ఎల్లయ్య,కూస శేఖర్,బోడిగే సత్తయ్య, మొండయ్య, సంతోష్,లచ్చయ్య ఎల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ బద్దం ఆనందరెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ బొలిశెట్టి రాజేశం, లింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

మడేలేశ్వరస్వామి బోనాల వేడుకలు

జూలపల్లి, జూన్ 30 : వడ్కాపూర్‌లో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ మడేలేశ్వరస్వామి ఆషాఢ మాసం బోనాల వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య భక్తులు ఆలయానికి తరలి వెళ్లారు. మహిళలు దేవతామూర్తులకు బోనాలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహం బోనమెత్తి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎర్రోళ్ల రాములు పాల్గొన్నారు.

మున్నూరు కాపుసంఘం కార్యవర్గం

జూలపల్లి, జూన్ 30 : జూలపల్లిలో మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. టి ఎన్నికలు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కొప్పుల మహేశ్, మండలాధ్యక్షుడు నాడెం మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామాధ్యక్షుడిగా నాడెం శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా బండి రాజయ్య, కటుకం నర్సయ్య, ప్రధాన కార్యదర్శులుగా బండి స్వామి, కటుకం మల్లయ్య, సంయుక్త కార్యదర్శిగా వంగపెల్లి వెంకటరమణ, ప్రచార కార్యదర్శిగా అనంతుల రమేశ్, కోశాధికారిగా ఐల కిషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ఖమ్మం సతీశ్, ఐల రాజయ్య, పెంచాల మల్లయ్య, కామల్ల లచ్చయ్య, సాన నర్సయ్య, గుమ్మడి మల్లయ్య ఎన్నికయ్యారు.

ఆదివరాహ స్వామి సన్నిధిలో చిన్నారుల నృత్య ప్రదర్శన

నృత్యోత్సవంలో పాల్గొన్న చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న నిర్వాహకులు

కమాన్‌పూర్, జూన్ 30: మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరాహ స్వామి సన్నిధిలో ఆదివారం చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. శ్రీ మువ్వగోపాల కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ విజయవాడ సౌజన్యంతో నృత్యోత్సవం నిర్వహించారు. రెండు రాష్ట్రాల నుంచి కూచిపూడి నృత్య కళాకారులు హాజరయ్యారు. ప్రదర్శనలో పాల్గొన్న 150 మంది చిన్నారులకు మెమెంటోలు అందజేశారు. అలాగే 20 మంది గురువుల ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఆలయ ప్రధాన అర్చకులు వరప్రసాద్, భూపల్లి జ్యోతి, మల్లేశ్, నరసింహాచారి, కొలిపాక లక్ష్మి, నిర్వాహకులు నంది రాజు అరుణ, కల్యాణ్, సాయి నరసింహ పాల్గొన్నారు.

2న మండల సభ

జూలపల్లి, జూన్ 30 : జూలపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో పద్మజ తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, సింగిల్ విండో చైర్మన్లు, అధికారులు సకాలంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

ధర్మారంలో..

ధర్మారం,జూన్30: ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ అధ్యక్షతన ధర్మారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉంటుందని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎంపీటీసీ పాలక వర్గం గడువు ఈ నెల 4న పూర్తి కానుంది. ఇదే చివరి సర్వసభ్య సమావేశం కానుంది. సమావేశానికి సభ్యులు, అధికారులు సకాలంలో హాజరై విజయవంతం కావాలని కోరారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

పెద్దపల్లి, జూన్30: లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో నిత్యం డయాబెటిక్ టెస్టింగ్ క్యాంపులు నిర్వహించి చరిత్ర సృష్టించినట్లు క్లబ్ అధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లు తెలిపారు. గత ఏడాది జూలై ఒకటో తేదీన ప్రారంభించిన సేవలు 366 రోజులు పూర్తి చేసుకున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలోని సుభాష్ నగర్ చౌరస్తాలో 110 మందికి షుగర్ పరీక్షలు చేశారు. ఇప్పటి వరకు 25వేలకు పైగా ప్రజలకు ఉచితంగా పరీక్షలు చేశామని తెలిపారు.క్లబ్ సెక్రటరీ వేల్పుల రమేశ్, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, క్లబ్ డయబెటిస్ క్యాంప్స్ కో -ఆర్డినేటర్ డాక్టర్ గంప రోహిత్, ఉపాధ్యక్షుడు మీసాల సత్యనారాయణ, సీనియర్ సభ్యులు డాక్టర్ పీ మల్లేశం, వీ తిరుపతి రావు, కావేటి రాజగోపాల్, మట్ట రాంరెడ్డి, కుమారస్వామి, కే మహేందర్ రావు, నీలయ్య పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధి ఎంచుకోవాలి

కుట్టు మిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్,జూన్ 30:మహిళలు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని కుటుంబానికి ఆసరాగా నిలిచేలా ఉండాలని, మహిళలు ముందుకొస్తే ఏదైనా సాధించగలరని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. మండలంలోని గర్రెపల్లిలో అభయ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు నెలల ఉచిత కుట్టు శిక్షణ, మెహందీ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు హాజరై 34 మంది మహిళలకు ఉచిత శిక్షణతో పాటు సర్టిఫికెట్స్, సబ్సిడీపై మిషన్స్ ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, ఎంపీడీవో దివ్య దర్శన రావు, ఎంపీటీసీ అనూష, మాజీ సర్పంచ్ వీరగోని సుజాత-రమేశ్‌గౌడ్, అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర, లతో పాటు తదితరులు ఉన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

కమాన్‌పూర్, జూన్ 30: ముల్కలపల్లిలో సింగరేణి ఆర్జీ-3 ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్జీ-3 ఏరియా జీఎం ఎన్ సుధాకర్ రావు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతోపాటు ఉద్యోగుల సంక్షేమం, ప్రభావిత గ్రామాల ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఓసీపీ-1 రేమిడియేషన్ ప్లాన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముల్కలపల్లి గ్రామ అభివృద్ధికి సంస్థ పరంగా అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ, డాక్టర్ కిరణ్ రాజ్‌కు మార్, ఎస్‌వోటు జీఎం రఘుపతి, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ రామచంద్రారెడ్డి, ఐఎన్టీ యూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, అధకారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, పర్యావరణ అధికారి రాజారెడ్డి, పీఎం రవీందర్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ కల్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నేత భాస్కర్‌రావు వర్ధంతి

గోదావరిఖని, జూల్ 30: నల్ల నేలపై ఎర్రని సూర్యుడిలా ఏఐటీయూసీ, సీపీఐ నేత భాస్కర్‌రావు గని కార్మికుల సంక్షేమం కోసం పరితపించాడని యూనియన్ నేతలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో భాస్కర్‌రావు 33వ వర్ధంతి నిర్వహించారు. ఈ సభలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నేతలు ఆయన సేవలను కొనియాడారు. 1963 లో సింగరేణి కాలరీస్ యూనియన్ అధ్యక్షుడిగా యూనియన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి బొగ్గు గని కార్మికుల సంక్షేమానికి అనేక హక్కులను సాధించిన మహానేత అని కొనియాడారు. ముందుగా భాస్కర్‌రావు విగ్రహానికి పూలమాల వేసిన నాయకులు ఘన నివాళులర్పించారు. ఇక్కడ యూనియన్ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి ఆరెల్లి పోశం, సీపీఐ నగర కార్యదర్శి కే కనకరాజు, ఏఐటీయూసీ నాయకులు వేల్పుల నారాయణ, ఎం శేషకుమార్, ఎం శ్రీధర్, బీ కనకయ్య, మద్దెల దినేశ్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్‌కుమార్‌తో పాటు పిట్ కార్యదర్శిలు, ప్రజా నాట్యమండలి కళాకారులు ఎజ్జ రాజయ్య, చీకటి అంజయ్య, వై లెనిన్, రొంటాల లింగయ్య, సదా మల్లేశ్, ఇతర కళాకారులు దయానర్సింగ్, కొప్పుల రాజనర్సు ఉన్నారు.

టీమిండియా విజయంపై సంబురాలు

రామగిరి, జూన్ 30: టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా విజయం సాధించడంతో రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆదివారం పలువురు చిన్నారులు సంబురాలు జరిపారు. అండర్-14 ఎస్‌జీఎఫ్ కెప్టెన్ పల్లె సాక్షిత్ రావు ఆధ్వర్యంలో చిన్నారులు కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి

కమాన్‌పూర్, జూన్ 30: కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా జూలపల్లికి చెందిన సాన రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్‌పూర్ 2వ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ సింహరాజు కోదండరాం హాజరై అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి శంకర్, కోశాధికారిగా విజయ్‌కుమార్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు సంపత్ రావు, బాబురావు, అశోక్, వినోద్, ఇనగంటి భాస్కరరావు, కోలేటి మారుతి, రాజసాగర్, లింగమూర్తి, శరత్ కుమార్, లక్ష్మీరాజం, సమ్మయ్య, అంజయ్య, సతీశ్, జబ్బుర్‌ఖాన్, బండ సాయి శంకర్, నవీన్, సంపత్, రాజ్ కుమార్ తదితరులున్నారు.

బాధ్యతల స్వీకరణ

ధర్మారం,జూన్30: ధర్మారం ఎస్ఐగా శీలం లక్ష్మణ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల పట్టణ ఠాణా నుంచి ధర్మారం పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ సత్యనారాయణ రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. కొత్త ఎస్ఐకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

గో సంరక్షణకు విరాళం

సుల్తానాబాద్ జూన్30: గోవుల సంరక్షణకు సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విరాళం అందజేశారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీ శ్రీ ధర్మశాస్త్ర గోశాలకు విరాళం అందజేశారు. గోవుల సంరక్షణకు గోశాల నిర్వాహకులు రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 10వేలు నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకుడు బండారి సూర్య వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఐల రమేశ్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్, చొప్పరి సుమన్, కొమురవెల్లి భాస్కర్,సాదుల సుగుణాకర్, పల్ల సురేశ్, కామని వెంకటేశం, శ్రీకాంత్, మల్లేశం, కొలిపాక రవి,ఉల్లంగుల శ్రీనివాస్, కొమరవెల్లి శ్రీనివాస్, కాశీం సుంకవేణు,రామచంద్రం,రామకృష్ణ, ప్రశాంత్, నల్ల మధు సోడా శ్రీను, ప్రభాకర్,ఎల్లయ్య, సామల విద్యాసాగర్, తోపాటు అధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.

రైలుకింద పడి ఒకరి ఆత్మహత్య

జ్యోతినగర్(రామగుండం),జూన్ 30: రామగుండం అయోధ్యనగర్‌కు చెందిన పందిళ్ల ప్రశాంత్(34) ఆదివారం రామగుండం రైల్వేస్టేషన్ ఏరియా అండర్ బ్రిడ్జి వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రామగుండం రైల్వే హెడ్‌కానిస్టేబుల్ జీ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం ప్రశాంత్ నాయీ బ్రాహ్మణుడు. భార్య సదాలక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కులవృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య సదాలక్ష్మి ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ తిరుపతి కేసునమోదు చేశారు.

మహామునేశ్వర ఆలయంలో పూజలు

కాల్వశ్రీరాంపూర్, జూన్ 30: మండల కేంద్రంలోని పాండవుల గుట్టపై ఉన్న జగత్ మహామునేశ్వర స్వామి ఆలయంలో యోగా చార్య సంపత్‌కుమార్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బసవత్తుల రాజమౌళి ఆచార్యులు యోగాచార్య సంపత్‌కుమార్‌ను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంపత్‌కుమార్ ఇప్పటికీ యోగాకు సంబంధించి 40 పుస్తకాలు రాశారని తెలిపారు. అలాగే గ్రామీణ భాష పై కూడా పుస్తకం రాశారని పేర్కొన్నారు. యోగాతో పాటు కరాటే, ఈపీటీ ఉపాధ్యాయుడిగా క్రీడాకారులను, ఎంతో మంది శిష్యులను సంపత్‌కుమార్ కలిగి ఉండడం గొప్ప విషయమని రాజమౌళి ఆచార్యులు పేర్కొన్నారు. అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వచనం చేశారు.